హస్తం గుర్తుకే ఓటు వేయాలి

మల్కాజ్‌గిరి లోక్‌సభ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డికి మద్దతుగా నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లోని అంజయ్యనగర్, అబ్రహార్‌నగర్, ముస్లిం బస్తీ ప్రాంతాల్లో ఆదివారం టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి ఇంటింటికీ వెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ ఆదివారం ట్రినిటీ లూథరన్ చర్చి, లార్డ్ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చిల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. క్రైస్తవులు కాంగ్రెస్‌కే ఓటు వేయాలని కోరారు.



ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఈటల రాజేందర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న ఓబీసీ బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్



బీజేపీకే ఓటు వేయాలి

మల్కాజ్‌గిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా ఆదివారం బూత్‌నెంబర్ 7లో రాష్ట్ర ఓబీసీ బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ చేదురుపల్లి శ్రీనివాస్‌గౌడ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈటల రాజేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, సంతోష్, మహేష్, ఫణీంద్ర, విక్కీ, యోగి, రామకృష్ణ, బూత్ మెంబర్లు పాల్గొన్నారు. – కూకట్‌పల్లి జోన్ బృందం

కారు గుర్తుకే ఓటు వేయాలి

మల్కాజ్‌గిరి లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా కూకట్‌పల్లి జోన్ పరిధిలో గులాబీ శ్రేణులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఆదివారం కార్పొరేటర్లు సబిహా బేగం, ఆవుల రవీందర్‌రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ వార్వారి డివిజన్లలో కార్యకర్తలతో కలిసి గల్లీ గల్లీ తిరిగారు. కారు గుర్తుకే ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.



జనతానగర్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్

కేటీఆర్ రోడ్‌ షోను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: కొండాపూర్ ఆర్‌టీఏ ఆఫీస్ వద్ద సోమవారం సాయంత్రం 5గంటలకు జరగబోయే బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్డు షోను జయప్రదం చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. ఆదివారం వివేకానందనగర్ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో కార్పొరేటర్‌లు, పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో సమీక్షా, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళదామన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, జూపల్లి సత్యనారాయణ, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ సాయిబాబా, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మాజీ కౌన్సిలర్ మోహన్‌గౌడ్, రవీందర్ ముదిరాజ్, గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో గళం వినిపిస్తా

నాగోలు: ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తనని ఎంపీగా గెలిపిస్తే పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై గళం వినిపిస్తానని మల్కాజిగిరి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి పెండ్యాల శేషసాయి వరప్రసాద్ (వైష్ణవీ ప్రసాద్) అన్నారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గం, ఉప్పల్ నియోజకవర్గం, మల్కాజిగిరి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, కంటోన్మెంట్ పరిధిలోని వివిధ కాలనీల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైష్ణవీ ప్రసాద్ మాట్లాడుతూ... మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి చేసేందుకు తనను ఎంపీగా గెలిపించాలని కోరారు. బ్రహ్మశ్రీ సుభాష్ పత్రిజీ ఆశీస్సులతో పిరమిడ్ పార్టీ బలపర్చిన తనను ఫ్లూట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. మల్కాజిగిరి చౌరస్తాలోని కృష్ణా కాంప్లెక్స్‌లో సమావేశం నిర్వహించారు. పలు కాలనీ సంఘాల నాయకులు ఆయనకు మద్దతు ప్రకటించారు. నాయకులు శ్రవణ్‌యాదవ్, సుధాకర్, సుబ్రహ్మణం, శ్రీనివాస్, మంజుల, శ్రీవాణి, అరుణ, రాజేశ్వరి, రవికుమార్ పాల్గొన్నారు.



వైష్ణవీ ప్రసాద్‌కు మద్దతు తెలుపుతున్న కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు

'మోదీ అభివృద్ధికి ఆకర్షితులమై బీజేపీలో చేరుతున్నాం'

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీనగర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు అంజియాదవ్, సంతోష్, వందన, రాజేశ్వరి, మణెమ్మ, పోలమ్మ, శంకర్, సాయి, సురేష్ బీజేపీలో చేరారు. మేడ్చల్ జిల్లా బీజేపీ సెక్రటరీ పులిగొళ్ల శ్రీనివాస్ యాదవ్ వారికి పార్టీ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ప్రధాని నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరామని వారు పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి లోక్‌సభలో బీజేపీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నీలం రతన్‌కుమార్, అంకిత్‌సింగ్, సునీల్‌జాదవ్, పూజారం మామాజీ, రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ హామీలు అమలు చేయలేదు'

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలో చేవెళ్ల లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మద్దతుగా ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఓటర్లను కలిసి కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఇంటింటి ప్రచారంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయటం లేదని ఆరోపించారు.

విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలి

ఆల్విన్‌కాలనీ: చేవెళ్ల లోక్‌సభ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని శక్తి కేంద్రం ఇన్‌చార్జి వీరూ యాదవ్, బీఎన్‌ల ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం కొనసాగింది. హైదర్‌నగర్ డివిజన్ బృందావన్‌కాలనీలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. ఈ ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

చేవెళ్లలో కాంగ్రెస్‌కే ఓటు వేయాలి

ఆల్విన్‌కాలనీ: చేవెళ్ల లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ కోరారు. ఆదివారం ఖాజానగర్ కాలనీలో ఆయన ప్రచారం చేసి కాంగ్రెస్‌కే ఓటు వేయాలని కోరారు. గడ్డం రంజిత్‌రెడ్డి సోదరుడు నరేందర్‌రెడ్డి, అల్లుడు రాజేష్ రెడ్డిల సమక్షంలో ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీ, ఆదర్శనగర్, సుభాష్ చంద్రబోస్ నగర్,గణేష్ నగర్ కాలనీలకు చెందిన సుమారు 500 మంది కాలనీ వాసులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, గిరి ప్రసాద్‌రెడ్డి, జి. రవి, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, అగ్రవాసు పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

బూత్ కమిటీల సమావేశంలో కార్పొరేటర్ ముద్దం

ఓల్డ్‌బోయిన్‌పల్లి: మల్కాజ్‌గిరి లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరం పని చేయాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. ఆదివారం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లోని బూత్ కమిటీ నాయకులతో సమావేశం నిర్వహించారు. డివిజన్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థికి అత్యధిక మెజార్టీ వచ్చేలా పని చేయాలని సూచించారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూనే... కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేయని హామీలను ఓటర్లకు వివరించాలన్నారు. అనంతరం అపార్టుమెంట్ వాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ.. కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్‌గౌడ్, మక్కాల నర్సింగ్‌రావు, కర్రె జంగయ్య, సయ్యద్ ఏజాజ్, ఇర్ఫాన్, మేకల హరినాథ్, గడ్డం నర్సింగ్‌రావు, బుర్రి యాదగిరి, బల్‌రాజు, వాసుయాదవ్, మైపాల్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, గణేష్‌చారి, ఖాదీర్, లలితా, సరోజినిదేవి, శాలిని, సంతోషి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



దేశాన్ని రక్షించాలంటే మోదీని దించాల్సిందే..

బాలానగర్: బాలానగర్ పారిశ్రామికవాడలో సీపీఎం, ఇండి అలయన్స్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డిని మల్కాజ్‌గిరి లోక్‌సభ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం, కాంగ్రెస్ నాయకులు భూపతిరెడ్డి, ఐలాపురం రాజశేఖర్, కీలుకాని లక్ష్మణ్, ప్రగతినగర్ కార్పొరేటర్ వెంకట రామయ్య మాట్లాడుతూ... దేశంలో ఆర్థిక, సామాజిక, అసమానతలు విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. నిరుద్యోగం, నిత్యావసరాల ధరలు పూర్తిగా ఆకాశాన్నంటేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని రక్షించాలంటే మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అశోక్, జిల్లా కమిటీ సభ్యులు ఎం. శంకర్, కృష్ణానాయక్, చంద్రశేఖర్, కరుణ, వెంకట ననరసయ్య, బాలు, దేవదానం, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



బాలానగర్ పారిశ్రామికవాడలో సునీతారెడ్డికి మద్దతుగా కార్మికులు, సీపీఎం నాయకుల బైక్ ర్యాలీ

రేపు బీసీ జర్నలిస్టుల సమావేశం

కూకట్‌పల్లి: బీసీ జర్నలిస్టుల సమావేశం లక్డీకాపూల్‌లోని సెంట్రల్ కోర్టు హోటల్‌లో 7వ తేదీన ఉదయం 10నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్నట్లు సీనియర్ జర్నలిస్టు శిల్వేరి శ్రీశైలం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ హాజరవుతారని పేర్కొన్నారు. సమాజాన్ని ప్రభావితం చేసే మేధావి వర్గమైన జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ పరిస్థితులను అధిగమించడానికి జర్నలిస్టుల సమస్యలపై చర్చించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్నటువంటి పరిస్థితుల్లో సమాజంలో బీసీ జర్నలిస్టుల పాత్ర, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీసీ జర్నలిస్టులు హాజరై జయప్రదం చేయాలని శ్రీశైలం కోరారు.

వాకర్స్‌తో ఎమ్మెల్యే ముఖాముఖి

బాలానగర్: ఓల్డ్ ఎయిర్‌పోర్టు రోడ్డులోని పార్కు, భరత్‌నగర్ పార్కుల్లో ఆదివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రచారంలో భాగంగా వాకర్స్‌తో ముఖాముఖి అయ్యారు. మల్కాజ్‌గిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్, బాబూరావు, తూము శ్రావణ్‌కుమార్, భిక్షపతి, అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేతలకు ఎమ్మెల్యే పరామర్శ

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకులు రాము ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అదే విధంగా ఫతేనగర్ డివిజన్‌కి చెందిన సీనియర్ నాయకులు గోవిందప్ప, ఖలీల్‌లను నేరుగా వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు.

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు

విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందనలు

కూకట్‌పల్లి: పదో తరగతి ఫలితాల్లో కూకట్‌పల్లి దయార్‌గూడకు చెందిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. విద్యార్థులు మేఘన, నందకిషోర్‌లు ఆదివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.